కర్నూలు | నంద్యాల
వార్త
23 అక్టోబరు, 2022 ఆదివారం పేజీలు

# రాహుల్‌ని కలిసిన కేంద్ర మాజీ మంత్రి డా.టి సుబ్బరామిరెడ్డి



**కర్నూలు,అక్టోబరు 22,ప్రభాతవార్త బ్యూరో :** భారత్ జోడోయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీని కేంద్ర మాజీ మంత్రి డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు. భారత్ జోడో యాత్ర ఏపిలోని కర్నూలు జిల్లాలో ఇటీవల దిగ్విజయంగా పూర్తి చేసుకుని కర్ణాటకలో అడుగు పెట్టారు. కర్నూల్‌లో పర్యటించిన సందర్భంగా ఆయనను కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులు డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా టిఎస్సార్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీకి జనం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కర్నూల్ జిల్లాలో కూడా విశేష స్పందన కనిపించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కీలక అభివృద్ధి అంశాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నందున రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందనే ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు. మర్యాదపూర్వకంగా కలుసుకున్న టిఎస్సార్ శాలువాతో రాహుల్‌ని సత్కరించారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకత కలిగి ఉన్న సుబ్బరామిరెడ్డిని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించారు.

# అడ్డదిడ్డంగా పేలుతున్న.. టపాసులు

- యూనియన్ ముసుగులో వసూళ్లు
- అనుమతులు లేకుండా షాపులు
- జిఎస్టి కట్టిన బాధితుల గందరగోళం
- దీపావళి బాణసంచా అంగళ్ళ ఏర్పాట్లు అక్రమాలు



• వివరాలు 2లో

**కర్నూలు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలో దీపావళి పండుగకు సంబంధించి ఏర్పాటు చేసిన టపాకాయల బాణసంచా షాపుల విషయంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని కొందరు వ్యాపారులు వాపోతున్నారు. అధికంగా షాపులు ఏర్పాటు చేశారని ఏర్పాటు చేశారు. అదే క్రమంలో మరికొందరు జిఎస్టి కట్టి దరఖాస్తు చేసుకున్నప్పటికీ పరిశీలించలేదు. మొత్తం మీద ఇందులో వర్గ పోరు నడిసి వ్యాపారులకు అన్యాయం జరిగిందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఏది ఏమైనా చివరకు వర్గాలు ఒకటైనప్పటికీ అక్రమాలు మాత్రం ఆగలేదు. మామూలుగా ఒక్కో వ్యాపారి నుంచి యూనియన్ 28,500 వసూలు చేస్తుంది. అందులో గ్రౌండ్ రెంట్ కట్టడంతోపాటు షెడ్డు వేయిస్తారు. కరెంట్ బిల్లు కడతారు, ఇంకా చిల్లర ఖర్చులు ఏమైనా ఉంటే చూసుకుంటారు. అందుకు 28,500 ఎందుకు అన్న ప్రశ్న వినిపిస్తోంది. ఇదిలా ఉండగా తాజాగా దుకాణాలకు సంబంధించి శుక్రవారం సాయంత్రం అనుమతులు ఉన్న దుకాణాల వరుసక్రమం కోసం డిప్పు నిర్వహించారు.

## ఉల్లిగడ్డకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యం

మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు



2లో

**కర్నూలు, అక్టోబర్, 22, ప్రభాతవార్త :** ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు మార్కెట్ యార్డ్ నందు ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో కమీషన్ ఏజెంట్లు, ట్రేడర్స్ తో అభిప్రాయలను సేకరించిన జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందుకు రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. అయితే గత కొంత కాలంగా వానలు బాగా కురవడంతో ఉల్లి పంట బాగా దెబ్బతిని రైతులకు గిట్టుబాటు ధర లభించలేదన్నారు. అందుకుగాను కొనుగోలుదారులను పెంచడంతో పాటు ఉల్లిగడ్డలకు తెగులు నివారించేందుకు రైతులకు పంట సమయంలో అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ ఏడిని ఆదేశించారు. అలాగే ఉల్లి కోత సమయంలో కూడా ఉల్లిగడ్డలను గ్రేడింగ్ పద్ధతిలో తరలించడంతో రైతులకు లాభం చేకూరుతుందన్నారు.

## కుర్వ సిద్దన్నది ముమ్మాటికి రాజకీయ హత్య

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట్ల



**కర్నూలు న్యూటిసి, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** గత నెల 19వ తేదిన కోడుమూరు పట్టణంలో జరిగిన కుర్వ సిద్దన్న హత్య ముమ్మాటికి రాజకీయ హత్యననే అయితే వైసీపీ ప్రభుత్వం అండదండలతో ఈకేసును పోలీస్ వారు పక్కదారి పట్టించేందుకు రూ.20 లక్షల వరకు ఒప్పందం కుదుర్చుకొని కేసును పక్కదారి పట్టించేదుకు కుర్వ సిద్దన్నది రాజకీయ హత్యకాదని కేవలం భూ తగాదాల వల్ల అడవారితో అక్రమ సంబంధం కారణంగానే హత్య జరిగిందని కేసు నమోదుచేసినట్లు పత్రిక ప్రకటన విడుదల చేయడాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి తీవ్రంగా ఖండిచారు. టిడిపి పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులుప సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు అకేపోగు ప్రభాకర్, పిజి నరసింహులు యాదవ్, నంద్యాల నాగేంద్రకుమార్, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి నవీన్లతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఈ అంశాన్ని వెల్లడించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పోలీసు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని పోలీస్‌వారు కూడ వైసీపీ కార్యకర్తలే అని వైసీపీ కార్యకర్తలకంటే ఎక్కవగా జగన్‌కు పనిచేస్తున్నారని పోలీస్ వారి అండతో వైసీపీ నాయకులు అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఏమాత్రం మానవత్వం ఉన్నా సొంత చిన్నాన కేసు విషయంలో సుప్రీంకోర్టు పక్కారా ష్ట్రా కోర్టులో విచారణకు నిర్ణయం తీసుకున్నందున వెంటనే మీ పదవికి రాజీనామా చేసి కేసు విచారణ నిష్పాక్షపాతంగా త్వరతగతిన పూర్తిఅయ్యేందుకు దోషులకు శిక్షపడేలా చేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సంజీవలక్షీ , డి జేమ్స్, బి హనుమంతరావు చౌదరి, సత్రం రామకృష్ణుడు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీడీపీ గేటు ఎత్తివేత

- 1000 క్యూసెక్కుల నీటిని మండ్రికి విడుదల



.జీడీపీ గేట్లు ఎత్తి నీటిని హంద్రీకి వదిలిన దృశ్యం

**గోనెగండ్ల అక్టోబరు 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు నాలుగవ గేట్ ఎత్తి వెయ్యి క్యూసెక్కుల నీటిని శనివారం సాయంత్రం అధికారులు హంద్రీకి విడుదల చేశారు.శనివారం ఉదయం నుంచి ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు వచ్చి చేరుతుంది.సుమారు రెండు వేల క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు అధికారులు తెలిపారు.ప్రాజెక్టులో నీటి నిలువ సామర్థ్యం 4.5టిఎంసీ ఉండగా శనివారం ఉదయం వరకు 4.120 టీఎంసీల నీటి నిలువ ఉంచారు.అయితే నీటి ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి చేరుతుండటంతో ఒక గేట్ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినట్లు ఏఈ మహమ్మద్ ఆలీ తెలిపారు.అలాగే ప్రాజెక్టులో 4.3టీఎంసీల నీటిని నిలువ చేసుకొని తరువాత గేట్‌ను బంద్ చేస్తామని వారు తెలిపారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రితోనే సంక్షేమ పథకాలు సాధ్యం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



**హొళగుంద,అక్టోబరు 22,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం హొళగుంద గ్రామంలోని సచివాలయం-4 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి జయరాం పర్యటించారు. ముందుగా నూతన గ్రామ సచివాలయాన్ని,రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయనకు వైకాపా నాయకులు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ మండల కేంద్రమైన హొళగుందకు సంబంధించిన సంక్షేమ పథకాల ద్వార రూ.43కోట్లు81లక్షలు లబ్ధిదారులు లబ్ధిపొందారన్నారు. ఈ నెల 13న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగిందని ఈ సమావేశంలో కార్యకర్తల సమక్షంలో ఆలూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం కావడంతో రోడ్ల సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన ముఖ్యమంత్రి జగన్ నేడు పంచాయతీ రాజ్ శాఖ కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రికి తెలిపారు. మూడున్నరేళ్ల పాలనలో సచివాలయం-4పరిధిలో సుమారు రూ.20కోట్ల55లక్షల సంక్షేమం,అభివృద్ధి జరిగిందన్నారు. అంతకుముందు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్,వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సచివాలయం-4కుఉ మంజూరైన రూ.20లక్షలు డ్రైనేజీ,నీటిట్యాంకు,సిసిరోడ్డు కోసం ఖర్చు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి గడపలో సమస్యలు పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగూ అర్హత ఉండి అబివృద్ధి సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే వారు తమ వాలంటరి ద్వార సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే అర్హతను బట్టి వారికి మంజూరు చేస్తారని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సిఎం జగన్ అందచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..?మీ వాలంటరీ పనితీరు ఎలా ఉంది..?అని అడిగి తెలుసుకున్నారు. ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఆలూరు ఇచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి,సర్పంచ్ చలవాది రంగమ్మ,మండల కన్వీనర్ షఫీవుల్లా,ఎంపిపి నూర జహాన్ తనయుడు ఈసా,సింగిల్‌విండో చైర్మన్ మేలిగిరి మల్లికార్జున,సీనియర్ నాయకులు కోగిలతోట శేషప్ప,ఎంపిడిఓ దాసనాయక్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,ఉప సర్పంచ్ మీనాక్షమ్మ భర్త దొడ్డబసప్ప,కోఆప్షన్ మెంబర్ సాయిభేష్,కోగిలతోట సర్పంచ్ నాగప్ప, మాజీ సర్పంచ్ వెంకటేష్,కుమారస్వామి,తోక వెంకటేష్,రామకృష్ణ,గోవిందు,చిన్నహ్యాట మల్లికార్జున,హనుమప్ప,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 13,235 మంది రైతుల ఈకెవైసి వెంటనే పూర్తిచేయాలి

- పంటలకు ఈక్రాప్ ఇన్సురెన్స్ వర్తింపచేయాలి - జిల్లా కలెక్టర్

**నంద్యాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** ఈపంట నమోదు భీమా ప్రిమియం మొత్తానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న 13,235 మంది రైతుల ఈకెవైసి తక్షణమే పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ వ్యవసాయ అధికారులను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటీనరీ హాల్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావులు పాల్గొన్నారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీవర్షాలకు సబంధించిన వరదల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం నివేదికలు ఇవ్వాలని అదేశించారు. రైతులకు ఉపయోగపడే చర్యలను చేపట్టాలని సూచించారు. నెలకు 10 రైతుభరోసా కేంద్రాల ను అధికారులను పర్యవేక్షించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకురావాలన్నారు. మండల స్థాయి సమావేశంలో చర్చిన విషయాలను సభాదృ ష్టికి తేవాలన్నారు. ప్రభుత్వం వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తు ప్రతిజి ల్లాలో వ్యవసాయ సలహామండలి బోర్డు ఏర్పాటు చేసిందని చెప్పారు. పంట ఉత్ప త్తులపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. మొక్కజొన్న పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఉద్యాన పంటలైన అరటి, మిరప, ఉల్లి పంటలకు కూడ ఈక్రాప్ ఇన్సురెన్సు వర్తిస్తుందన్న విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. శెనగ విత్తనాలను రైతులకు సరఫరా చేసి ఉంటే బాగుండేదన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటించి అధిక దిగుబడులు సాధించేందుకు కృషిచేయాలని సూచించారు. పొలం బడి కార్యక్రమా న్ని



# ప్రజారక్షణకు పోలీసులు జవాబుదారి

- సైబర్ నేరాగాళ్ళపై అవగాహన కల్పించాలి
- నేరాలు జరగకుండా గస్తీ ముమ్మరం
- లాంగ్ స్టాడింగ్ పెండింగ్ కేసులను త్వగతిగా



**నంద్యాల క్రైం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** ప్రజా రక్షణ పరిరక్షణలో పోలీసులు జవాబుదారితనంగా ఉండాలిన జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. పోలీసులంటే ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యవహారించాలని ఆయన సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, డిఎస్పీలు మహేశ్వర్‌రెడ్డి, శృతిలతో కలిసి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాగాళ్ళలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదేశించారు. 2020 సంవత ్సరం నందు నమోదైన కేసులను త్వరగతిగా పూర్తిచేయాలని అదేశించారు. కేసు దర్యాప్తు ముం దుకు సాగడానికి ఆయన అధికారులకు మెలకువ లను సూచించారు. బీట్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. వాహనాలకు సైరన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. గస్తీ పట్టిష్టంగా నిర్వహిస్తే నేరాలు సులువుగా నియంత్రించవచ్చన్నారు. ప్రతిపోలీస్‌స్టేషన్‌పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాల్లో రహదారులపై సిపి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నిఘానేత్రంలో దొంగలు దొంగతనానికి పాల్పడితే పట్టివేయవచ్చని సూచించారు. చీటింగ్, అన్‌లైన్ మోసాలు సైబర్ నేరగాళ్ళపై ప్రతే ్యక నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో అన్‌లైన్ మోసాలు అధికశాతం జరుగుతున్నాయని తెలిపారు. 4-జి టు 5-జి కొత్త రకం మోసగాళ్లు తెరలేపారన్నారు. ప్రజాసొమ్మును ఒకక్షణం కల్లుగప్పించి మోసాలు చేస్తున్నారని వీటిపై ప్రతే ్యక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను పసిగట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా ముగించి చార్జిషిట్ దాఖలు చేయాలని అదేశించారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసులో సమగ్ర విచారణ చేసి అచూకి త్వరగా తెలుసుకోవాలన్నారు. మహిళా రక్షణ కోసం ప్రవేశపెట్టిన దిశయాప్ మరింత పటిష్టం చేయాలని వీటిపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రొబిషన్ ఎక్సైజ్ కేసులకు సబంధించి సీజ్ చేసిన వాహనాలను సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని డిస్పోజల్‌చేయాలని అదేశించారు. స్టేషన్‌లో రాజీ అయినటువంటి కేసులను లోక్‌అదాలత్ ద్వారా డిస్పోజల్ చేయాలని మట్కా, జూదం, క్రికెట్, గుట్కా తదితర అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై దృష్టి ఉంచాలన్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐలు కృష్ణయ్య, సురేష్‌బాబు, నాగలక్ష్మయ్య, జయరాం, జీవన్ గంగాధర్‌బాబు, వాకా మురళీమోహన్, వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐలు హరిప్రసాద్,, సుబ్బరామిరెడ్డిలు పాల్గొన్నారు.

## 'నాయినిపల్లెలో విషాదం .. 70గొర్రెపిల్లలు మృతి'

- అవగాహన లోపంతో ఓవర్‌డోస్ మందు ఇచ్చిన గొర్రెల కాపర్లు - తట్టుకోలేక మృతి చెందిన గొర్రెపిల్లలు- రూ.2లక్షల ఆస్థి నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల వేడుకోలు

**నాయినిపల్లె (కొలిమిగుండ్ల), అక్టోబరు 22, ప్రభాతవార్త :** మండలంలోని నాయినిపల్లె గ్రామంలో తీవ్ర విషాదకర సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నాగరాజు, కేశరాజు, చంద్ర, రామచంద్రాయుడు అనే నలుగురు గొర్రెల కాపరులకు చెందిన 70గొర్రె పిల్లలు ఒకేసారి మృతి చె ందిన బాధాకర సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. పుట్టిన 15రోజుల తర్వాత ఇవ్వాల్సిన డీ వార్మింగ్ మందును, గొర్రెల కాపరులు వారం రోజుల గొర్రె పిల్లలకు మందును తాపించారు. అది కూడా ఓవర్ డోస్ ఇవ్వడంతో గొర్రె పిల్లలు తట్టుకోలేక కాసేపటికే మృతి చెందాయి. దీంతో బాధితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలిసిన వెంటనే మాజీ జడ్పిటీసీ సభ్యులు ఎర్రబోతుల ఉదయ్ బాస్కంరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. కొలిమిగుండ్ల పశు వైద్యాధికారిణి పద్మావతి మృతి చెందిన గొర్రె పిల్లలను పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు రూ.2లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.



# మొబైల్ ఆధార్ సెంటర్‌ను వినియోగించుకోండి

**కల్లూరు, అక్టోబర్22, ప్రభాతవార్త:** ఈనెల 25వ తేది నుండి 31వ తేది వరకు కర్నూలు జిల్లా పరిధిలోని అన్ని మండలాలు మరియు మున్సిపాలిటీలో మొబైల్ ఆధార్ కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని కావునా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు కోరారు.కొత్తగా ఆధార్ నమోదు చేయుట,ఆధార్ నమోదు పూర్తయి ఆధార్ కార్డులేనివారు,5-15సంవత్సరాల లోపు బాలబాలికలు,ఇంటి చిరునామా, మొబైల్ నంబర్,ఫోటో మార్చుకొనదలచినవారు అదే విధంగా వేలిముద్రలు వంటి బయోమెట్రిక్ వంటి వాటిని అప్‌డేట్ చేయించుకోదలచినవారు ఈ ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. అదే విధంగా 2010 నుండి 2016 సంవత్సరాల మధ్య ఆధార్ నమోదు చేసుకోని తరువాత ఒక్కసారి కూడా ఆధార్ అప్‌డేట్ చేయించుకోనివారు విధిగా ఆధార్ కేంద్రాలను సందర్శించాలని ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు కోరారు.



మొబైల్ ఆధార్ సెంటర్ గురించి ప్రజలకు తెలియజేస్తున్న జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు

## సేవకుడిగా పనిచేస్తా ఎమ్మెల్సీగా గెలిపించండి



కర్నూలు మున్సిపాలిటి, అక్టోబర్ 22, ప్రభాతవార్త: రాయలసీమ పశ్చిమ ప్రాంత పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం మద్దిలేటి అన్నారు. శనివారం ఓ ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ఎయిడెడ్ సంస్థల్లో పనిచేసు_్తన్న పార్ట్‌టైం ఉద్యోగులు, నిరుద్యోగులు అత్యంత దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని వాపోయారు. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా వారి సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో సిబ్బందికి ఏడాదిలో తొమ్మిది నెలలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని వేసవి సెలవుల్లో జీతాలు ఇవ్వడం లేదన్నారు. ఆ మూడు నెలల్లో టీచర్స్ లెక్చరర్లు కూలిపనికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీగా ఆశీర్వదిస్తే ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు నిరుద్యోగుల సమస్యలపై శాసన మండలి వేదికగా పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేగడగూడూరులో విలేజ్ హెల్త్ క్లినిక్ కార్యక్రమం



మహిళ వద్దనుండి రక్తం సేకరిస్తున్న దృశ్యం

వెలుగోడు, అక్టోబరు22, ప్రభాతవార్త : వెలుగోడు మండలంలోని రేగడగూడూరు గ్రామంలో వేల్పనూరు పిహెచ్ అధ్వర్యంలో విలేజ్ హెల్త్ క్లినిక్ కార్యక్రమాన్ని వైద్యాధికారి వంశీకృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ గ్రామాలలో అనారోగ్యానికి గురి అయిన ప్రజలు పిహెచ్‌సీ, పెద్ద అసుపత్రికి, ప్రైవేటు అసుపత్రులకు వెళ్లవలసిన అవసరం లేకుండా గ్రామంలోనే వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. వ్యాధి లక్షణాలను బట్టి పరీక్షలు నిర్వహించి దానికి సంబందించిన స్పెషలిస్టు వైద్యం కోసం రెఫర్ చేస్తున్నామన్నారు. రోగులకు 14 రకాల పరీక్షలు, 67 రకాల మందులు అంబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, శిశు మరణాలు తగ్గించేందుకు పని చేస్తున్నామన్నారు. బీపీ. షుగస్, ఇతన జీవనశైలి జబ్బులకు సంబందించిన రోగులకు రెగ్యులర్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఇఓ శ్రీనివాసులు, ఎమ్ఎల్‌హెచ్‌పి, ఎమ్‌పిహెచ్ఎ, ఏఎన్ఎమ్, అశావర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## విధులను సమర్థవంతంగా నిర్వర్తించండి : సిడిపిఓ



ఆలూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త : అంగన్‌వాడి కార్యకర్తగా పదోన్నతి పొందిన వారు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆలూరు సిడిపిఓ లలిత అన్నారు. శనివారం ఆలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నలుగురు అంగన్‌వాడి హెల్పర్లకు వర్కర్లుగా పదోన్నతులు పొందారు. ఆలూరు 5వ కేంద్రం హెల్పర్ ఎం లక్ష్మి, కోగిలతోట 1వ కేంద్రం హెల్పర్ లక్ష్మిదేవి, పుటకలమర్రి కేంద్రం హెల్పర్ లీలావతి, మొలగవల్లి 7వ కేంద్రం హెల్పర్ నాగరత్నమ్మలకు వర్కర్లుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు సిడిపిఓ తెలిపారు. ఈ సందర్భంగా వారికి ఆర్డర్స్ కాపీలను అందచేశారు. ఆమె మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండ అంకితభావంతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

## తూకాల్లో వ్యత్యాసాలు వస్తే చర్యలు



తూకాలను పరిశీలిస్తున్న లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వర కుమార్

దేవనకొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త : రేషన్ డీలర్లు తమ కాటాలలో తూకాలలో వ్యత్యాసాలు వస్తే చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ పరమేశ్వరకుమార్ సూచించారు. శనివారం దేవనకొండ తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని డీలర్ల కాటాలను పరిశీలించి వాటికి ముద్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తప్పనిసరిగా కాటాలకు ముద్రలు వేయించుకోవాలని సూచించారు. కాటా సక్రమంగా లేకుండ బియ్యం వేసినట్లయితే అటువంటి వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ టిఏ శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 25న శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం మూసివేత

బనగానపల్లెరూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయాన్ని ఈనెల 25వ తేదిన సూర్యగ్రహణం కారణంగా మూసివేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వి.ఎల్.ఎన్.రామానుజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 25వ తేది మంగళవారం ఉదయం 6గంటల నుండి రాత్రి 8గంటల వరకు ఆలయం తలుపులు మూసివేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం 26వ తేది ఉదయం ఆలయం సంప్రోక్షణ జరిపిన తరువాత యథావిధిగా భక్తులకు అమ్మవారి దర్శనం

## భక్త కన్నప్ప గురుకులం విద్యార్థులకు దుప్పట్లు పంపిణి

కొత్తపల్లి(నందికొట్కూరు), అక్టోబర్ 22, ప్రభాతవార్త: మండలల పరిధిలోని గోకవరం గ్రామంలోని భక్త కన్నప్ప గురుకులం చెంచు విద్యార్థులకు ఏపి సర్వే ట్రైనింగ్ అకాడమీ విజయవాడ జాయింట్ డైరెక్టర్ మరియు వైస్ ప్రిన్సిపల్ సి.హెచ్.వి.యస్.యన్.కుమార్ తన తల్లి పేరున దుప్పట్లు అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుకు దుప్పట్లు, టవాళ్ళు, జంబుకానాళ్ళు 51 మందికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.సుధాకర్ మాట్లాడుతు అవాస విద్యార్థుకు అందరు సహకరిస్తున్నారని కావున విద్యార్థులు మంచి క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరుతో పాటు సమాజానికి ఉపయోగపడాలని ఆయన తెలిపారు. దాతల సహకారం మరువలేనిదని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అవాస రామక్రిష్ణ బృందం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరమణ, శ్రీమతి గుణంపల్లి నారాయణమ్మ వైద్యశాల పర్యవేక్షకులు సి.వాసుదేవరెడ్డి తదతరులు పాల్గొన్నారు.



చెందు విద్యార్థులకు దుప్పటు అందజేస్తున్న వి.యస్.యన్.

## ఎమ్మెల్యేకు కార్తీకమాస ఉత్సవ ఆహ్వానపత్రిక అందజేత

బనగానపల్లె, అక్టోబర్22, ప్రభాతవార్త: మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ కార్తీకమాస ఉత్సవాల ఆహ్వానపత్రికను ఈవో చంద్రశేఖర్‌రెడ్డి మరియు పాలక మండలి సభ్యులు, అర్చకులు శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి అందజేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను సత్కరించి ఆహ్వానపత్రికను



ఆహ్వానపత్రికను చూపుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి

అందజేశారు. ఈనెల 26నుండి నవంబర్ 23వ తేది వరకు కార్తీకమాసోత్సవాలు యాగంటి క్షేత్రంలో నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 31వ తేది మొదటి సోమవారం అవుతుందని నవంబర్ 7వ తేది రెండవ సోమవారం అవుతుందని గుర్తు చేశారు. నవంబర్ 7న కార్తీకదీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, బింగిమళ్ల హనుమానయ్య, పుల్లారెడ్డి, బసప్ప, యామ మనోహర్‌రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, చెర్లోకొత్తూరు మాధవరెడ్డి, మహేష్, అర్చకులు మహేశ్వర్మ, సత్యమయ్య, చిన్న, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి..

కోసిగి, అక్టోబరు 22, ప్రభాతవార్త : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుని వారికి పంట నష్టపరిహారం అందించాలని జిల్లా రైతు సంఘం నాయకులు గిడ్డయ్య, జగన్నాధం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.. అతివృష్టితో రైతులు వేసిన పంటలు నష్టపోవడంతో శనివారం రైతు సంఘం తాలూకా అధ్యక్షులు గోపాల్, కార్యదర్శి భాస్కర్‌యాదవ్‌ల అధ్యక్షతన జిల్లా నాయకులు నష్టపోయిన పొలాల్లో పర్యటించారు.. ఈ సందర్భ:గా మండల సిపిఐ నాయకులు తాయన్న, సహాయకార్యదర్శి ఉలిగయ్యలతో కలసి వారు కోసిగి మండలంలోని పలు గ్రామాల్లో పొలాలను పవిశీలించారు.. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 రోజులుగా ఎడతెరిప లేకుండా భారీ వర్షాలు కురవడంతో ఉల్లి, పత్తి, మిరప, వేరుశనగ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. పంటల సాగుకోసం రైతులు ఖరీఫ్ సీజన్‌లో బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను పూర్తిగా మాఫీ చేయాలన్నారు.. ముఖ్యంగా అతివృష్టితో నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి వారికి ఆర్థికంగా సహాయం





చేయాలన్నారు.. పంటల బీమా, పంటల కోసం ఎలాంటి షరత్తులు లేకుండా రుణాలు అందించాలన్నారు.. మిరప పంటకు రూ.లక్ష, ఉల్లి పంటకు రూ.50వేలు, పెట్టుబడి పెట్టి రైతులు పూర్తిగా పీకలలోతుకు మునిగిపోయారన్నారు..ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతాంగాన్నికి పరిహారం అందించి వర్షాలకు తడిసిన దాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతుసంఘం నాయకులు డికే సిద్దప్ప, ఈరన్న, రాజు, ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షులు ఈరేష్, మండల సహాయ కార్యదర్శి వీరేఉష్‌లు తదితరులు పాల్గొన్నారు..

## దర్శి నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లెరూరల్, అక్టోబర్22, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ఒంగోలు పార్లమెంట్‌లోని దర్శి నియోజకవర్గం పీజీఎన్ కాంప్లెక్స్ నందు తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం మరియు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ పరిచయ కార్యక్రమంలో ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్‌ల కన్వీనర్, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా బీసీ జనార్ధన్‌రెడ్డి అక్కడికి చేరుకోగానే ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీకాంత్ ఆయనకు పూలమాలలు, శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు టీడీపీ అభ్యర్థిని గెలిపించి వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. అధికారంలోకి వస్తే ఉద్యోగ క్యాలెండర్‌ను అమలు చేస్తానన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దానిని మరిచి నిరుద్యోగులను పట్టించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు, ఒంగోలుపార్లమెంట్ ఐ టీడీపీ ప్రధాన కార్యదర్శి రామయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ



బ్రహ్మంచౌదరి, నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అన్ని రంగాల ఉద్యోగులు, పట్టభద్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## 'మోటార్‌సైకిల్ చోరీ - కేసు నమోదు'

కొలిమిగుండ్ల, అక్టోబరు 22, ప్రభాతవార్త : మండలంలోని తిమ్మనాయినిపేట గ్రామంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండుగలు మోటార్‌సైకిల్ ఎత్తుకెళ్లినట్లు కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు చేశారు. గ్రామానికి చెందిన దూదేకుల అల్లాబకాష్ తన ఎపి క్యూహెచ్- 1492 నంబర్ గల మోటార్‌సైకిల్ శుక్రవారం రాత్రి ఇంటి ముందు పార్కింగ్ చేసి వుంచారు. అయితే శనివారం ఉదయం లేచి చూసేసరికి మోటార్ సైకిల్ కనబడలేదని బాధితుడు తెలిపారు. గుర్తు తెలియని దుండుగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. దీ ంతో ఎస్ఐ రమేష్‌రెడ్డి బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చదువుతో సమానంగా క్రీడల్లో రాణించండి



కర్నూలుక్రైమ్, అక్టోబర్, 22, ప్రభాతవార్తః-ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతో సమానంగా క్రీడా రంగంలో కూడా రాణించి మేటి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వ్యాయామ ఉపాధ్యాయులకు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి సూచించారు. శనివారం బీ.క్యాంపు లోని సిల్వర్ జూబ్లీ కళాశాల క్రీడామైదానంలో జిల్లా స్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలను జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర బాబు తో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఉత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి నాగరత్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకై ఓటరు నమోదు చేసుకోండి



వెల్దుర్తి, అక్టోబర్21, ప్రభాతవార్త : రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోండని మండల తహశీల్దార్ పి.రాజేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరుపుటకు అవసరమైన ఓటరు జాబితాను క్రొత్తగా తయారు చేయుటకు షెడ్యూల్ జారీ చేసినందున 1.10.2022వ తేదిన బహిరంగ నోటీస్ జారీచేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 1 నుంచి నవంబర్7, 2022వ తేది వరకు ఓటర్ల నమోదుకు సంబంధించి అధికారులు, డెసిగ్నేటిడ్ అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.

## పెండింగ్‌లో ఉన్న విద్యాదివెన వసతిదివెన తక్షణమే విడుదల చేయాలి



ఆదోని, అక్టోబరు 22, ప్రభాతవార్త : 5నెలలు అవుతున్న కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదని విద్యార్థులంతా కలిసి మాకు పాఠ్యపుస్తకాలు ఉపకర వేతనాలు ఇవ్వాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్, ఆదోని డివిజన్ కార్యదర్శి ఉదయ్‌లు డిమాండ్ చేశారు. శనివారం ఆలూరులో జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి డిఎస్ఎఫ్ ఆధ్వర ్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానుద్దేశించి డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్, ఆదోని డివిజన్ కార్యదర్శి ఉదయ్ ఆలూరు నియోజకవర్గం చిరులు మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు కళాశాలకు వచ్చి చదువుకుందాం అంటే 5నెలలు అవుతున్న కూడా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు విద్యాదీవెన, వసతిదీవెనను తక్షణమే విడుదల చేయాలన్నారు. పేద విద్యార్థులు ప్రభుత్వం నుండి కాస్తో కూస్తో ఉపకార వేతనాలు వస్తున్నాయాని విద్యార్థులు చదువుతున్నారన్నారు. అలాంటి విద్యార్థుల ఆశలపై నీళ్ల చల్లకుండా పెండింగ్‌లో ఉన్నటువంటి ఉపకార వేతనాలను తక్షణమే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు ఆదోని డివిజన్ ఉపాధ్యక్షుడు చిరు, సుమంత్, కవిత, మెగాన, హర్షిత, నజిమ, తులసి, రాజు, నరేంద్ర, చంద్రమోహన్, మల్లికార్జున, రాజు, అయ్యప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి



దేవనకొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త : జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి కొళాయి కనెక్షన్లు ఇచ్చి తాగునీటిని సరఫరా చేస్తున్నామని వెలమకూరు సర్పంచ్ తోలు భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.12లక్షలతో పాటు కొంత గ్రామ పంచాయతీ నిధులతో గ్రామంలో మొత్తం 200కుళాయిలకు కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో కొళాయి కనెక్షన్లు లేక గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడేవారన్నారు. ప్రస్తుతం ఇంటింటికి కొళాయి కనెక్షన్లు ఇచ్చి తాగునీటిని పుష్కలంగా అందించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు సిద్దంగా ఉనానన్నారు.

## ప్రజలను, రైతులను భయపెట్టి లొంగతీసుకోవాలని ఎమ్మెల్యే, అధికారులు చూస్తున్నారు



పాణ్యం, అక్టోబర్22, ప్రభాతవార్త ; గ్రీన్ కో కంపెనీ పవర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన పిన్నాపురం బాధితా రైతులకు న్యాయం చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ అధికారులు కలిసి రైతుల భూములను దీనికో కంపెనీకి కట్టపెట్టాలని కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గ్రీన్ కో పవర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయి నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్న పిన్నాపురం గ్రామ బాధజత రైతులను శనివారం సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్, ఏపీ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు, ఉపాధ్యక్షులు సద్దాంహుసేన్, జిల్లా నాయకులు సుధాకర్, తదితరులు గ్రామాన్ని సందర్శించి బాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాధిత రైతులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఆర్డీఓ బాధితా రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, సాగు చేసుకుంటున్న రైతులకు భూమి హక్కు కల్పిస్తామన్న అధికారుల హామీ ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. అధికారులు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన మేమున్నామని చెప్పుకునే ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి రైతులకు డబ్బులు ఇప్పించకుండా ఎన్ని రోజులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా ఎందుకు అడ్డుపడుతున్నాని, ఎవరు ప్రయోజనం కోసం మీ ప్రయోజనం కోసమా గ్రీన్ కో కంపెనీ ప్రయోజనం కోసమా అంటూ నిలదీశారు. ఎవరికి తెలియకుండా 450 ఎకరాల సాగులో ఉన్న రైతుల భూమిని గ్రీన్ కో కంపెనీకి కట్టబెట్టేందుకు కుట్ర జరుగుతుందని రైతులు గమనించాలని ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. ఎమ్మెల్యే అధికారులు గ్రీన్ కో కంపెనీ గ్రామ రైతులను ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. గ్రామంలో ప్రజల మధ్య ఉన్న ఐక్యతను దెబ్బతీసి ప్రజల్లో చీలిక వచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పిన్నాపురం గ్రామ గ్రీన్‌కో కంపెనీ భూ బాధిత రైతులు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా పోరాఇ నష్టపరిహారంసాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ర్రాష్టస్థాయి బేస్‌బాల్ పోటీలకు వందగల్లు విద్యార్థులు ఎంపిక..



కోసిగి, అక్టోబరు 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని వందగల్లు జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన బాలికలు రాష్ట్ర బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు చెన్నయ్య శనివారం తెలిపారు.. వందగల్లు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సంధ్య, అలాగే 9వ తరగతి చదువుతున్న తాయమ్మ అనే విద్యార్థినీయులు ఎంపిక అయ్యారన్నారు.. ఈనెల 13న నంద్యాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో వీరిద్దరు అత్యుత్తమ ప్రతిభను కనపచడం జరిగిందన్నారు.. దీంతో ఈ నెల 22 నుండి ప్రకాశం జిల్లా సింగరాయకొండలో జరుగుతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.. ఈ సందర్భ:గా పాఠశాల హెచ్ఎం లింగమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయికి ఎంపికైన వీరిని అబినందించారు..

## గ్రామ అభివృద్దే తమ ధ్యేయం



హొళగుంద, అక్టోబరు 22, ప్రభాతవార్త : గ్రామ అభివృద్దే తమ ధ్యేయమని ఎండి హళ్లి సర్పంచ్ జి సుధాకర్ అనా ్నరు. ఈ సందర్భంగా శనివారం గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు డ్రైనేజులు, రోడ్డుపై నిల్వ ఉన్న నీరు, రహదారులకు ఇరువైపులా ముళ్ల కంపలు తొలగించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలకుండ ముందస్తుగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ ్బంది పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం దృష్టి



హాలహర్వి, అక్టోబరు 22, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో ఉండే మహిళలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ భీమప్పచౌదరి, జడ్‌పిటిసి లింగప్పలు అన్నారు. శనివారం డిఆర్‌డిఎ-వైకెపి ఆధ్వర్యంలో పెరటి కోళ్ల అబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఒక్కొక్క సెట్టు నందు 11కోళ్లు ఉంటాయని ఒక్కొక్క సెట్టు ఖరీదు రూ.3150లు అని వీటిని పెంచుకొని గుడ్ల ద్వారా కోళ్ల ద్వారా కుటుంబాల ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని వారన్నారు. ప్రతి ఒక్కరూ పేదరిక నిరూ ్మలన కోసం ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గుళ్యం, చింతకుంట, కామినహాల్, అర్థగిరి తదితర గ్రామాలకు 50సెట్టులు మంజూరు కావడంతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకెపి సిబ్బంది ఆంజనేయులు, వెంకటరత్నం, నరసింహుడు, వివోఏలు గోవిందు రాజులు, శేషప్ప, నాగమ్మ, ఈరన్న, భారతి, గోవిందు, శేఖన్న, గాదిలింగ పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోవాలి



దేవనకొండ, అక్టోబరు 22, ప్రభాతవార్త : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయుటకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహశీల్దార్ సుదర్శనం అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2019లోపు డిగ్రీ పూర్తి చేసుకున్న డిగ్రీ పట్టా కలిగిన ప్రతిఒక్కరు గ్రాడ్యుయేట్ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఫారం 18 దరఖాస్తు డిగ్రీ ప్రొవిజనల్, ఫోటో, ఓటరు కార్డు, ఆధార్ కార్డుతో ఆన్‌లైన్‌లో కానీ, తహశీల్దార్ కార్యాలయంలో కానీ ఎంపిడిఓ కార్యాలయంలో కానీ నవంబరు 7వ తేదీలోపు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రభుత్వ పాఠశాలలో భోదన చేస్తున్న ఉపాధ్యాయులు 6సం॥ల అనుభవం కలిగిన వారు నవంబరు 7వ తేదీలోపు ఆన్‌లైన్‌లో లేదా తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపుకు కృషి చేయండి



తుగ్గలి, అక్టోబరు 22, ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు, మండల కార్యదర్శి తిరుపాల్ నాయుడులు కోరారు. శనివారం పత్తికొండ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో తుగ్గలి, రాతన, జొన్నగిరి, పగిడిరాయి, ఎర్రగుడి, ఉప్పర్లపల్లితో పాటు మరిన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులను స్వయంగా కలుసుకుని టిడిపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చదువుకున్న యువత ఉద్యోగాలు, ఎమ్మెల్సీ ఎన్నికలను మంచి అవకాశంగా తీసుకుని టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో యువతను సిఎం జగన్ నట్టేట ముంచారని ప్రస్తుతం ఉన్న నిరంకుశ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలు మంచి అవకాశం అన్నారు. కావున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి చంద్రన్న, మనోహర్ చౌదరి, తిమ్మయ్యచౌదరి, జొన్నగిరి బాలన్న, పగిడిరాయి కొత్తూరు, శివరాముడులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రైతుభరోసా కేంద్రాలను తనిఖీ



మాధవరం(మంత్రాలయం), అక్టోబర్ 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని మాధవరం, 52-బసాపురం, చెట్నహళ్ళి రైతుభరోసా కేంద్రాలను ఏడిఏ మహమ్మద్ ఖాద్రి శనివారం తనిఖీ చేశారు. ఎరువులకు సంబంధించిన వివరాలను ఆయా గ్రామాల విఏఏలను అడిగి తెలుసుకున్నారు. ఈ పంట నమోదును పరిశీలించారు. పత్తి, మిరప, వరి పంటలను వెరిఫికేషన్ చేశారు. ముఖ్యంగా మిరప పంటలో ఉండే తెగుళ్ళ నివారణకు వ్యవసాయశాఖ అధికారులు తెలియజేసే సూచనలు పాటించాలని కోరారు. మిరప పంటలో వేరుకుళ్ళు తెగులు నివారణకు కార్బాడిజెయం 1 గ్రా.లీటర్ నీటిలో లేదా థయేఫినేట్ మిథాయిల్ 1 గ్రా.లీటర్ నీటికి కలుపుకొని మొక్కల దగ్గర పోసుకోవాలన్నారు. ఆకుముడత తెగులు నివారణకు ఫిప్రోనిల్ 2 ఎంఎల్ లీటర్ నీటికి లేదా స్పైనోషడ్ 0.3 ఎంఎల్ లీటర్ నీటికి కలుపుకొని ఆకులు బాగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. వీరి వెంట ఏఈఓ నరసింహుడు, విఏఏలు హైమావతి, మధుకర్, ప్రవీణ ఉన్నారు.

## కమీషన్ ఏర్పాటుపై హర్షం

తుగ్గలి, అక్టోబరు 22, ప్రభాతవార్త : వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చడానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక కమీషన్ ఏర్పాటుపై రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గుంత దేవి, విద్యాకమిటీ ఛైర్మన్ గుంత రఘులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఓట్ల కోసం వాల్మీకులను ఎస్టి జాబితాలో చేరుస్తామని ఆశపెట్టి మోసం చేశారన్నారు. వాల్మీకుల చిరకాల వాంఛ ఎస్టి జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరమన్నారు. దీంతో వాల్మీకి బోయలు వైకాపా ప్రభుత్వానికి అండగా నిలుస్తారని ఆకాంక్షించారు.

